హోమ్‌వర్క్ మాసము **01.02.2016**

## హోమ్‌వర్క్ వారము - 1

**హోమ్‌వర్క్ – "రోజూ వినే మహావాక్యాలే హోమ్‌వర్క్. ఏమి చెయ్యాలి అని రోజూ మురళిలో చదివి తెలుసుకోండి" – భగవానువాచ**

**1. స్వమానము –** నేను గోపీవల్లభుడి సత్యమైన గోపికను.

– మురళీనాదం వినగానే గోప గోపికలు తమను తాము మర్చిపోయేవారని... తమ పనులన్నిటినీ విడిచిపెట్టి మురళీధరుని మురళిని వినటానికి చేరుకునేవారని... ఆ మురళీనాదంలో తమ దేహ భానమునే మరచి అతీంద్రియ సుఖపు ఊయలలో ఊగేవారని... రాస్ చేసేవారని శాస్త్రాలలో ప్రసిద్ధి చెందింది. శాస్త్రాలలో వర్ణింపబడ్డ ఆ గోపగోపికలు మరెవరో కారు, మనమే.

**2. యోగాభ్యాసం –**

1. ఎవరి చెవులలో ఎప్పుడూ ఓంకార నాదం మారుమ్రోగుతూ ఉంటుందో అటువంటి భక్తులు చాలా గొప్పవారు అని అంటారు... మన చెవులలో కూడా మురళీధరుడి మధురమైన మురళి నాదం మారుమ్రోగుతూ ఉండాలి... అనగా పరమాత్ముని మహావాక్యాల స్మరణ చేస్తూ గోపగోపికలమైన మనం రోజంతా అతీంద్రియ ఆనందంలో ఊగిసలాడుదాం.
2. నేను ఈశ్వరీయ విద్యార్థిని... స్వయంగా భగవంతుడు నాకు చదివించడానికి పరంధామం నుండి వస్తారు... స్వయంగా భగవంతుడినే శిక్షకుడిగా పొందిన నేను ఎంత భాగ్యశాలిని... వాహ్ నేను, వాహ్ నా భాగ్యము... ఈ నషాలో మురళి వినండి మరియు రోజంతా ఈ నషాను స్థిరంగా పెట్టుకోండి.
3. మురళికి ముందు ఎంతో ప్రేమతో మురళీధరుడైన బాబాను ఆహ్వానించండి... వారినే ఎదురుగా చూస్తూ మురళిని వినండి... మురళి తర్వాత వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు చెప్తూ వీడ్కోలు పలకండి...

**3. ధారణ - రోజూ మురళి వినడము మరియు చదవడము**

– "మురళిని మిస్ చేసేవారిలా అనుకోండి–మేము 3 సింహాసనాలకు యజమాని కాదు, 2 సింహాసనాలకు యజమానిగా కూడా యథాశక్తిగా అవుతాము. కావున మురళి, మురళి, మురళి. ఎందుకంటే మురళిలో రోజువారీ డైరెక్షన్లు ఉంటాయి, నాలుగు సబ్జెక్టుల డైరెక్షన్లు ఉంటాయి, మరి రోజువారీ డైరెక్షన్లు తీసుకోవాలి కదా? ఏదైనా కారణాలతో ఎవరైతే మిస్ అవుతారో, వారు మురళిని ఎలా వినాలి అన్న ప్రోగ్రామును తయారుచేసుకోవాలి." **– మురళీధరుడు**

**4. చింతన -**

– మురళి మహత్వము/మురళి వినడం వలన 108 లాభాలు వ్రాయండి.
– మురళిని స్వయం కోసం సరళంగా/మనోరంజకంగా ఎలా చేసుకోవచ్చు?మురళినుండి పూర్తి లాభాన్ని ఎలా పొందాలి?
– సేవాకేంద్రంలో మురళి వినడంలో, వ్యక్తిగతంగా మురళిని చదవడంలో తేడా ఏమిటి? ఉత్తమం ఏమిటి?
– రోజు మురళి నుండి హోమ్‌వర్క్ ఎలా తియ్యాలి మరియు దానిని ప్రాక్టికల్‌లో ఎలా తీసుకురావాలి?

**5. తపస్వీల కొరకు –** ప్రియమైన తపస్వీకుల్లారా! ప్రియమైన బాబా అన్నారు, "ఒకవేళ రోజూ మురళిలో బాబా చెప్పింది పిల్లలు చేస్తే వారినే బాబాకు గారాల పిల్లలు, ఆజ్ఞాకారీ పిల్లలు అని అనబడుతుంది. రోజూ మురళిలో నాలుగు సబ్జెక్టుల హోమ్‌వర్క్ ఉంటుంది. మనసుకూ ఉంటుంది, వాణికి ఉంటుంది, కర్మలపై అటెన్షన్ మరియు దివ్యతపై అటెన్షన్ యొక్క హోమ్‌వర్క్. హోమ్‌వర్క్‌లో బిజీగా ఉంటే వ్యర్థ సంకల్పాలు వచ్చే మార్జిన్ ఉండదు." మరి రండి, ఇప్పుడు రోజూ మురళి నుండి తక్కువలో తక్కువ ఒక్క హోమ్‌వర్క్ తీసుకుందాము, రోజంతా దానిపై కార్యం చేద్దాము, దానిని అభ్యాసం చేస్తూ మరియు అనుభవం చేస్తూ జీవితంలో ధారణ చేద్దాము.